క్లుప్తంగా

ఉచిత నేత్ర వైద్య శిబిరానికి స్పందన



నకరికల్లు: మధుమేహ వ్యాధిగ్రస్తులు ఎప్పటికప్పుడు కంటిపరీక్షలు చేయించుకోవాలని ఆప్తమాలజీ టెక్నీషియన్ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. నరసరావుపేటలోని స్కందన్ నేత్రాలయం ఆధ్వర్యంలో స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఉచిత కంటి పరీక్షలు, కంటి శుక్లం నిర్ధారణ పరీక్షలు గురువారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కంటి శుక్లమును ప్రాథమిక దశలో గుర్తించి తగిన వైద్యం పొందితే కంటిచూపు మందగించకుండా కాపాడుకోవచ్చన్నారు. కార్యక్రమంలో సంగుల మల్లికార్జునరావు, యర్రంరెడ్డి కృష్ణారెడ్డి, భార్గవ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ కార్యకర్తకు నివాళి



నకరికల్లు: కార్యకర్తల మృతి తీరని లోటని వైఎస్సార్ సీపీ సత్తెనపల్లి ఇన్‌చార్జి డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవ్ రెడ్డి అన్నారు. మండలంలోని కండ్లకుంట గ్రామానికి చెందిన చట్టి ఆంజనేయులు అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవ్‌రెడ్డి గ్రామానికి వచ్చి ఆంజనేయులు మృతదేహానికి నివాళులు అర్పించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఆయన వెంట మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి, కంఠమనేని కోటయ్య, చట్టి అప్పయ్య, కంఠమనేని చందు, అలపర్తి భాస్కరరావు, అట్లూరి పోలేసు, విజయరాజు, దావీదు, వెంకటేష్, తదితరులున్నారు.

భక్తిశ్రద్ధలతో ప్రతిష్ఠా మహోత్సవం

సత్తెనపల్లి: మండల పరిధిలోని రెంటపాళ్ల గ్రామంలో అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ప్రతిష్ఠ మహోత్సవం గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామిని మొక్కుకున్నారు. భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. నాయకులు దరువూరి నాగేశ్వరరావు, మక్కపాటి రామచంద్రరావు తదితరులు ఉన్నారు.

దోమల నివారణకు చర్యలు



రాజుపాలెం: మండలంలోని ప్రభుత్వం వసతి గృహాలలో దోమల నివారణకు ఆర్‌ఎంపీ సిబ్బంది మాలాథీయన్ ద్రావణం గురువారం పిచికారీ చేశారు. మండలంలోని బాలుర బీసీ వసతి గృహంలో, కస్తూర్బాగాంధీ బాలికల వసతి గృహంలో ద్రావణాన్ని పిచికారీ చేశారు. హెల్త్ సూపర్‌వైజర్ జీవన్‌రావు మాట్లాడుతూ దోమల కుట్టకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ పగడాల ముక్కంటి, మలేరియా సూపర్‌వైజర్లు మల్లేశ్వరరావు, రాజేష్‌పాల్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

మర్యాదపూర్వక కలయిక



సత్తెనపల్లి: నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు పూనూరి గౌతమ్‌రెడ్డిని వైఎస్సార్‌సీపీ సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవ్‌రెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలబొకే అందజేసి దుశ్శాలువతో సత్కరించారు.

వనబాల అలంకరణలో వాసవీ మాత



పిడుగురాళ్ల: పట్టణంలోని జానపాడు రోడ్డులో గల వాసవీ అమ్మవారి దేవస్థానంలో గురువారం జన్మదినోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. అమ్మవారు వనబాల అలంకరణలో దర్శనమిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలను అందజేశారు.



సత్తెనపల్లి: జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే



సత్తెనపల్లి: మాట్లాడుతున్న పెండ్యాల మహేష్



సత్తెనపల్లి: మాట్లాడుతున్న నరిశేటి వేణుగోపాల్

ఘనంగా కార్మిక దినోత్సవం

పెదకూరపాడు: కార్మిక దినోత్సవాన్ని పలు ప్రాంతాల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన పెదకూరపాడు లగడపాడు సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఎర్రజెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగాపెదకూరపాడు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి, ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షుడు మునుగోటి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా మాట్లాడుతూ కార్మికుల శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా ప్రపంచ కార్మిక దినోత్సవం జరుపుకొంటున్నట్లు గుర్తుచేశారు. నాయకులు కోటేశ్వరరావు, సుధాకర్, తేల ప్రసాదు, నాగులు మీరా, పల్లి సత్యం, శేఖర్, ఏడుకొండలు, యోహాన్, నేలపాటి ఏసోబు, పేతురు, రత్నబాబు, రాజేష్, అంకమయ్య దాసు పాల్గొన్నారు. ఏఐటీయూసీ ఎర్రజెండాను ఇండియన్ గ్యాస్ కంపెనీ హమాలీలు గోడౌన్ వద్ద ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

క్రోసూరు: మే డే సందర్భంగా సీపీఎం జెండాను ఎగరవేసిన జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.రవిబాబు మాట్లాడుతూ కేంద్రం లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని పేర్కొన్నారు. కౌలు రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు టి.హనుమంతరావు, యూటీఎఫ్ నాయకులు కె.ప్రకాష్ రావు, బి. నర్సింహారెడ్డి, పి.రామకృష్ణ, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ క్రోసూరు ప్రాజెక్టు అధ్యక్షులు శివ పార్వతి ,హెల్పర్లు విజయమ్మ , రజిని, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు చిలక యేసయ్య, మల్లికార్జున రావు, సీఐటీయూ మండల అధ్యక్షుడు మురళి పాల్గొన్నారు.

కార్మిక హక్కుల సాధనకు నిదర్శనం

అమరావతి: ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా సీపీఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం అమరావతిలో వేడులకను ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్మికులు, రిక్షా కార్మికులతో కలిసి నేతలు పలుచోట్ల ఎర్రజెండాలను ఆవిష్కరించారు. పంచాయతీ ఆఫీస్, పాత లారీ ఆఫీస్, అంబేద్కర్ సెంటర్, బస్టాండ్ సెంటర్, మ్యూజియం సెంటర్, సీపీఎం ఆఫీస్ ప్రాంతాల్లో జెండా ఆవిష్కరణ జరిగింది. సీఐటీయూ మండల కార్యదర్శి పి.సూరిబాబు మాట్లాడుతూ కార్మికులకు శ్రమ దోపిడీ నుంచి విముక్తి కోసం పోరాటాల నుంచి సాధించుకున్న హక్కులకు నిదర్శనం మే డే అన్నారు. ఈ నెల 20వ తేదీన దేశవ్యాప్తంగా కార్మిక, కర్షక సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. పంచాయతీ వర్కర్స్ నాయకులు గుడిసె సతీష్, వెంకటేశ్వర్లు, రిక్షా కార్మిక సంఘం నాయకులు టి.కృష్ణ కార్పెంటర్ల సంఘం నాయకులు ఎస్కే రఫీ, ఎం.సుబ్రహ్మణ్యం, సీఐటీయూ నాయకులు ఎస్ రాజు, కె. ఏషియా, సీపీఎం నాయకులు ఎస్‌డీ మోహిద్దీన్ వలి, వెంకటేశ్వరరాజు, మురహరి వివిధ ప్రజాసంఘాల నాయకులు నాగరాజు, టి. సూరిబాబు, టి. సుబ్బారావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



క్రోసూరు: సీపీఎం జెండా ఎగురవేసిన సీఐటీయూ నాయకులు

సీపీఐ ఆధ్వర్యంలో....

పల్నాడు జిల్లా సీపీఐ కార్యవర్గ సభ్యుడు బైరావటం రామకృష్ణ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో, బస్టాండ్ సెంటర్‌లో పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం సత్తెనపల్లి క్రాస్ రోడ్డు వద్ద అమరావతి ఆటో డ్రైవర్స్, వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. సీపీఐ నాయకులు నందిగం సుధాకర్, పి.శ్రీనివాసులు, బెజ్జ వేదాంతం, ప్రభుదాస్ లూథియా, గోపి శ్రీను, కె. మంత్రాలు, పి.నాగేశ్వరరావు, పి.నాగరాజు, ఆర్.నూకలరావు, మత్తయ్య తదితరులు పాల్గొన్నారు

కార్మికులకు అండగా పలు చట్టాలు

సత్తెనపల్లి: కార్మికుల పరిరక్షణ కోసం న్యాయ వ్యవస్థలో పలు చట్టాలు ఉన్నాయని పారా లీగల్ వలంటీర్ షేక్ సుభాని అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు సత్తెనపల్లి మండల న్యాయసేవాధికార కమిటీ చైర్మన్, సత్తెనపల్లి సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వి. విజయకుమార్ రెడ్డి సూచనల మేరకు వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ప్రత్యేక న్యాయ అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పారా లీగల్ వలంటీర్ షేక్ సుభాని మాట్లాడుతూ ప్రత్యేకంగా కార్మికుల హక్కులు, వివాదాలు పరిష్కరించటం కోసం కార్మిక న్యాయస్థానాలు కూడా ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. రైతు సంఘ నాయకుడు కోమటినేని శ్రీనివాసరావు , కార్మిక శాఖ ఉద్యోగి శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కార్మికుడు బీమా తీసుకోవాలి

రాజుపాలెం: మండల కేంద్రంలోని రాజుపాలెంలో భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో మే డే వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జెట్టి చిన్న కోటేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా పులిబండ్ల సాంబశివరావు, కోశాధికారిగా సీహెచ్ మోహన్‌రావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం జెండాను ఆవిష్కరించారు. నూతన అధ్యక్షుడు కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి కార్మికుడు బీమా కార్డు తీసుకోవాలని తెలిపారు. జల్లిపల్లి రఘు, పెండ్యాల వెంకట్రావు, చెవుల ప్రసన్న, పూల వెంకయ్య, ఆసుల యలమందరావు, తుమ్మల జాన్సన్, పులిబండ్ల శరత్, వాసా వెంకట్రావు, గోపి, చొక్కా నాగయ్య పాల్గొన్నారు.



అమరావతి: జెండా ఆవిష్కరణలో సీపీఎం నాయకులు, కార్యకర్తలు

కార్మికుల సమస్యలపై పోరాటం

సత్తెనపల్లి:అంతర్జాతీయ కార్మిక దినోత్సవం స్ఫూర్తితో కార్మికుల సమస్యలపై పోరాడాలని సీపీఎం సత్తెనపల్లి మండల కార్యదర్శి పెండ్యాల మహేష్ కార్మికులకు పిలుపునిచ్చారు. సత్తెనపల్లి మండలం రెంటపాళ్ళ, ఫణిదం, గుడిపూడి, నందిగామ, కందులవారిపాలెం, భీమవరం గ్రామాల్లో గురువారం మే డే జెండా ఆవిష్కరణ చేశారు. న్యాయవాది పిన్నమనేని పాములయ్య మాట్లాడుతూ కార్మికులు ప్రాణత్యాగం చేసి సాధించుకున్న 8 గంటల పని విధానం తదితరాల గురించి వివరించారు. రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు రావూరి పూర్ణచంద్రరావు, మక్కపాటి నరసింహారావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు జై భగత్, ఎం. వెంకటేశ్వర్లు, సీఐటీయూ నాయకులు మంద వేణు, రవి, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు వంగర తులసీరామ్, ఆవాజ్ నాయకులు షేక్ హుస్సేన్బా, ప్రజా సంఘాల నాయకులు బి.రామారావు, మకపాటి శివరావు, అనూష, దుగ్గి నాగేశ్వరరావు, షేక్ వీరబ్రహ్మం, పిలకత్తువు కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో..

ఏఐటీయూసీ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో గురువారం వేడుకలు నిర్వహించారు. అమరావతి బస్టాప్ వద్ద ఉన్న ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ -ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పతాకాన్ని విశ్రాంత లెక్చరర్ ఆర్. శేషయ్య, ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకుడు శివారెడ్డి, పీడబ్ల్యూడీ వర్క్ షాప్ - కెనాల్స్ వర్కర్స్ యూనియన్ కార్యాలయం వద్ద సీనియర్ నాయకులు ఎస్.జె.సి. విశ్రాంత ఉద్యోగి ఎస్.కె. సుభాని ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు. ఏఐటీయూసీ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షుడు కంబాల శ్రీనివాస్, సత్తెనపల్లి నియోజకవర్గ గౌరవ అధ్యక్షుడు, న్యాయవాది నరిశేటి వేణుగోపాల్, ఎస్టీయూ కార్యనిర్వాహణ అధ్యక్షుడు ఎస్.ఎం.సుభాని, సీపీఐ సత్తెనపల్లి నియోజకవర్గ సహాయ కార్యదర్శి వల్లెం లక్ష్మీ చెన్నకేశవరావు, ఏపీ ఆటో డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ నియోజకవర్గ కమిటీ అధ్యక్షుడు డీఆర్ మస్తాన్, ఎస్టీయూ జిల్లా నాయకులు ఎస్ఎం రహిమాన్, కె.సురేష్, ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు చిలక అగస్టీన్, కె. వీరాంజనేయులు, ప్రేమ్‌కుమార్, ఏడుకొండలు, యువజన సంఘం జిల్లా నాయకులు కంబాల ఆనంద్, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు రమణారెడ్డి, జి భాస్కర్, కిరణ్, యలమంద, ఎస్.బి.కె. సాహెబ్, డీ.ఎస్.బి.హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

సంపదలకు మూలం కార్మికుల స్వేదం

సంపదలకు మూలం కార్మికుల స్వేదమని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. మే డేను పురస్కరించుకొని పట్టణంలోని వడ్డవల్లి పోలేరమ్మ తల్లి గుడి వద్ద భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండాను గురువారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.

శ్రమ దోపిడీపై ఐక్యపోరాటం

నకరికల్లు: శ్రమ దోపిడీపై కలిసికట్టుగా పోరాడదామని సీపీఎం నాయకుడు ఈవూరి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక వై జంక్షన్‌లో, పీహెచ్‌సీలో, కుంకలగుంట, చేజర్ల, జిల్లాపేటతండా గ్రామాల్లో మే డే వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. సీఐటీయూ జెండాను ఎగురవేశారు. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. కార్మికులకు పులిహోర పంపిణీ చేశారు. కౌలు రైతు సంఘం మండల అధ్యక్షుడు జి.పిచ్చారావు, బండి ఆంజనేయులు, చట్టు కొండలు, వెంకటేశ్వర్లు, మోరా పేరయ్య, వజ్రగిరి జయరావు, పరసా చిన రామకోటి, షేక్ మహబూబ్ సుభాని, కొండారెడ్డి, సత్యనారాయణ రాజు, తెలగనేని వాసు, పాపిసెట్టి వెంకట కృష్ణారావు, ఈవూరి అప్పిరెడ్డి, వర్దీనాయక్, కోటేశ్వరరావు, గోవిందునాయక్, కొండానాయక్, ఆవుల వెంకటేశ్వర్లు, దుర్గాబాయి, బాలమ్మబాయి, ఆశా కార్యకర్తలు భూలక్ష్మి, ఆదాంబీ, సులోచన, రమాదేవి, నూర్జహాన్‌బేగం తదితరులు పాల్గొన్నారు.



నకరికల్లు: వై జంక్షన్‌లో ఎర్ర జెండా ఆవిష్కరణ



నకరికల్లు: పీహెచ్‌సీలో వేడుకలలో ఆశా కార్యకర్తలు, సీపీఎం నాయకులు

త్యాగాల ఫలితం



మాదల(ముప్పాళ్ళ): కార్మికుల త్యాగాల ఫలితమే మే డే అని సీపీఎం మండల కార్యదర్శి గుంటుపల్లి బాలకృష్ణ అన్నారు. మండలంలోని మాదల, నార్నెపాడు గ్రామాల్లో గురువారం జెండా ఆవిష్కరించారు. సీపీఎం నాయకులు కందిమళ్ళ సాంబశివరావు, తొరటి అమరలింగేశ్వరరావు, పఠాన్‌సైదాఖాన్, గారా జాలయ్య, నూకారపు సాంబశివరావు, మార్పుల వెంకటరెడ్డి, కూరపాటి ప్రభాకర్, యర్రంశెట్టి సుబ్బారావు, చావా శ్రీను, దారా చిన్నారావు, శ్రీనివాసరావు, కంచర్ల నాగేశ్వరరావు, దాసరి అప్పారావు, పెద్దిరెడ్డి, నాయుడు నాగేశ్వరరావు, కంచర్ల మునలయ్య తదితరులు పాల్గొన్నారు.



పెదకూరపాడు: నినాదాలు చేస్తున్న కార్మికులు



సత్తెనపల్లి: మాట్లాడుతున్న పారా లీగల్ వలంటీర్ సుభాని



రాజుపాలెం: కార్మికుల సంఘం నూతన అధ్యక్షుడితో నాయకులు

ప్రధాని సభకు ప్రత్యేక ఆర్టీసీ బస్సులు

సత్తెనపల్లి: రాజధాని అమరావతి పునఃనిర్మాణ పనుల ప్రారంభానికి శుక్రవారం ప్రధాని నరేంద్ర మోడీ రానున్న నేపథ్యంలో సత్తెనపల్లి ఆర్టీసీ డిపో నుంచి 24 బస్సులు కేటాయించినట్లు మేనేజర్ జీఎస్‌వీవీ కుమార్ గురువారం తెలిపారు. వీటిని కేవలం సత్తెనపల్లి ఆర్టీసీ డిపో నుంచి కేటాయించామని చెప్పారు. మిగతా జిల్లాల నుంచి కూడా కొన్ని బస్సులను నడపాలని వినతులు వచ్చినట్లు తెలిపారు.

సమయపాలన కీలకం

నకరికల్లు: ప్రధాన మంత్రి పర్యటన విజయవంతం చేయడానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని, సమయపాలన పాటించాలని మండల ప్రత్యేకాధికారి పి.ఝాన్సీరాణి అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో పలు శాఖల అధికారులతో గురువారం కో ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యటనకు బస్సులలో తరలివచ్చే ప్రజలకు తాగునీరు, ఆహారం, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేయాలన్నారు. ఆశా కార్యకర్త, వైద్యసిబ్బంది ప్రతిబస్‌లో ఉండేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. మండల స్థాయిలో ఏర్పాటు చేసిన బస్ పాయింట్ పర్సన్‌లతో జూమ్ మీటింగ్‌లో మాట్లాడిన అంశాలను వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జి.కాశయ్య, ఈఓపీఆర్డీ కె.వి.శివప్రసాద్, వ్యవసాయాధికారి కె.దేవదాసు, వెలుగు సిబ్బంది కనకారావు, నక్షత్రం, పంచాయతీరాజ్, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.



సూచనలిస్తున్న మండల ప్రత్యేకాధికారి ఝాన్సీరాణి

నాటుసారా రహిత మండలంగా తీర్చిదిద్దుదాం

మాచర్ల రూరల్: మాచర్ల మండలాన్ని నాటుసారా రహితంగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖాధికారులు గ్రామ స్థాయిలో పనిచేయాలని తహసీల్దార్ బి. కిరణ్ కుమార్ కోరారు. కార్యాలయంలో గురువారం నవోదయ 2.0 కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నాటుసారా నిర్మూలన కోసం మండలంలో ఏ కేటగిరి గ్రామాలుగా గుర్తించిన హసనాబాద్‌తండా, రేగులవరంతండా, చింతలతండాలలో గ్రామ కమిటీని ఏర్పాటు చేసి, నిరంతర నిఘా నిర్వహించాలని కోరారు. పాత కేసుల్లో ముద్దాయిలుగా ఉన్న వారిపైనా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. సారా తయారీని మాన్పించి ప్రత్యామ్నాయ జీవనోపాధి కోసం వారి కుటుంబ వివరాలు సేకరించాలని ఆదేశించారు. సారా తయారీ మానుకొని సాధారణ జీవితాన్ని గడిపే వారికి ప్రత్యేక ఆర్థిక రుణాలు అందించేందుకు జిల్లా కలెక్టర్లకు వారి జాబితాను పంపిస్తామని చెప్పారు. ముఖ్యంగా నాటుసారా తయారీకి ప్రధాన ముడిసరుకైన బెల్లం కొనుగోలు, అమ్మకాలను క్రమబద్ధీకరిస్తూ నిరంతర నిఘా ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. ఫారెస్టు భూముల్లో నాటుసారా తయారు చేస్తే ఫారెస్టు చట్టాలూ అమలు చేస్తామని రేంజర్ విజయలక్ష్మి తెలిపారు. నవోదయ 2.0 కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలంతా సహకరించాలని ఎక్సైజ్ సీఐ వెంకటరమణ కోరారు. కార్యక్రమంలో డీటీ బత్తుల వాణి, ఆర్ఐ అనిల్ కుమార్, వీఆర్వో ఆరుముళ్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహసీల్దార్ కిరణ్ కుమార్

పింఛన్లు పంపిణీ

క్రోసూరు: మండలంలో గురువారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు 92 శాతం పంపిణీ చేసినట్లు ఎంపీడీవో జి.శ్రీనివాస్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. మొత్తం 15 సచివాలయాల పరిధిలో 8,505 మంది లబ్ధిదారులు ఉన్నారని పేర్కొన్నారు. మొత్తం 92.33 శాతం పింఛన్లు పంపిణీ చేసినట్లు వివరించారు.

వైభవంగా శ్రీవారి కల్యాణం



సత్తెనపల్లి: పట్టణంలోని అచ్చంపేట రోడ్డులో గల శ్రీఅలివేలు మంగ పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి వారి దేవాలయంలో 55వ వార్షికోత్సవం సందర్భంగా గురువారం శ్రీవారికి దివ్య కల్యాణం వైభవంగా నిర్వహించారు. శ్రీవారిని శోభాయమానంగా అలంకరించి పాంచరాత్ర ఆగమోక్తం, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీమాన్, శ్రీచిత్రకవి శ్యామ్ ఆచార్య రామానుజ స్వామి ఆధ్వర్యంలో తిరుకల్యాణం, పుష్పయాగం జరిగాయి. అనంతరం అన్నప్రసాద వితరణ చేపట్టారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వారికి ఆటంకం కలగకుండా ఆలయ ధర్మకర్తలు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

జిల్లా చెస్ అండర్– 19 పోటీలకు నలుగురు ఎంపిక

మాచర్ల రూరల్: పల్నాడు జిల్లా చెస్ డెవలప్‌మెంట్ అసోసియేషన్, ఆంధ్రా చెస్ అసోసియేషన్ నేతృత్వంలో అండర్– 19 టోర్నమెంట్ పోటీలు గురువారం స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో నిర్వహించారు. పల్నాడు చెస్ అకాడమి కోచ్ కె. కిరణ్ కుమార్ నేతృత్వంలో నిర్వహించిన ఎంపికలో బాలురు విభాగంలో మొదటి రెండు స్థానాల్లో మాగ్నెస్, నీల్ ప్రజ్ఞాన్, బాలికల విభాగంలో హృతిక్ రెడ్డి, శ్రీనిహారిక ఎంపికయ్యారు. ఈ నలుగురు ఈ నెల 3,4 తేదీల్లో విజయవాడలో జరిగే పోటీలో పాల్గొంటారన్నారు. మొట్టమొదటి సారిగా పల్నాడు జిల్లా అండర్– 19 జట్ల ఎంపిక పోటీలను మాచర్లలో నిర్వహించుకోవడం శుభపరిణామమని, రానున్న రోజుల్లో రాష్ట్ర స్థాయి టోర్నమెంట్లనూ నిర్వహిస్తామని చెస్ కోచ్ కిరణ్ తెలిపారు. అనంతరం పోటీలో గెలుపొందిన విద్యార్థులకు మెమెంటోలు అందజేశారు.



విద్యార్థులతో కోచ్ కిరణ్ కుమార్

ఎస్టీ గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కారెంపూడి: స్థానిక గిరిజన బాలుర గురుకుల పాఠశాలలో ఐదవ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ పి. వేణుగోపాలరావు గురువారం ఒక ప్రకటనలో కోరారు. మొత్తం 40 సీట్లలో ఎస్టీలకు– 32, ఎస్సీలకు– 5, బీసీలకు– 2, ఓసీలకు– 1 సీటు కేటాయించనున్నట్లు తెలిపారు. పాఠశాలలో 6 నుంచి 9వ తరగతి వరకు మిగిలిన ఖాళీలను ఎస్టీ విద్యార్థులతో భర్తీ చేస్తామని పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థులంతా ఈ నెల 20వ తేదీలోపు దరఖాస్తులను పాఠశాలలో అందించాలని ప్రిన్సిపాల్ సూచించారు.

పీటీజీ పాఠశాలలో ....

విజయపురిసౌత్: స్థానిక గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల(పీటీజీ)లో 3వ తరగతి ప్రవేశానికి అర్హత కలిగిన ఎస్టీ, ఎస్సీ, బీసీ, ఓసీ విద్యార్థులు ఈ నెల 25వ తేదీలోపు దరఖాస్తులు అందజేయాలని ప్రిన్సిపాల్ పాన్నూరి శామ్యూల్ జోబ్ గురువారం తెలిపారు.

320 బస్తాల ధాన్యం కొనుగోలు

క్రోసూరు: మండలంలో రబీలో వరి సాగు చేసిన రైతుల నుంచి ప్రభుత్వం ఎట్టకేలకు గురువారం ధాన్యం కొనుగోలు ప్రారంభించింది. ఈ మేరకు ప్రొక్యూర్‌మెంట్ ఇన్‌చార్జి ఏడుకొండలు మాట్లాడుతూ ఆవుల వారిపాలెం ఆర్‌ఎస్‌ఏ పరిధిలో 320 బస్తాల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. వాట్సప్ షెడ్యూలింగ్ నంబర్ 73373 59375 ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని రైతులు ధాన్యం విక్రయించవచ్చని చెప్పారు.



ధాన్యం లోడింగ్ చేస్తున్న దృశ్యం

